# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 23-11-2024** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో జరిగిన సత్య సాయి బాబా జయంతోత్సవాల్లో గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ఈరోజు పాల్గొన్నారు**

2. **రాష్ట్రంలో రహదారుల మరమ్మతుల పనులను ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తున్నామని రహదారులు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు.**

3. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.**

4. **రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యమిస్తోందని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.**

5. **ఓటర్ల జాబితాలో సవరణలకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఈరోజు, రేపు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు.**

==========================

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవలు స్ఫూర్తిదాయకమని గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని సాయి కుల్వంత్ సమావేశ మందిరంలో ఈ రోజు జరిగిన సత్యసాయి బాబా జయంతోత్సవాల్లో గవర్నర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యసాయి బాబా భోదనలు అనుసరణీయమని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలను సత్య సాయి బాబా చేపట్టారని గవర్నర్ తెలియజేస్తూ,

వాయిస్ ( 30 సెకన్లు)

--------------------------

రాష్ట్రంలో రహదారుల మరమ్మతుల పనులను ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తున్నామని రహదారులు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని నిడమర్రు గ్రామంలో మంగళగిరి – నిడమర్రు రహదారికి సంబంధించిన పనులను మంత్రి నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ (29 సెకన్లు )

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 116వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది. మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు మరోసారి ఉ భయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

---------------------------

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రబీ సీజన్ లో పండించే వరి, మొక్కజొన్న, మినుములు, పెసలు పంటలకు బీమా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు విజయనగరం జిల్లా సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో బీమాకు సంబంధించిన కర పత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సేతు మాధవన్ మాట్లాడుతూ.. వరి పంటకు ఎకరాకు 630 రూపాయల ప్రీమియం, మొక్క జొన్నకు ఎకరాకు 540 , మినుములుకు ఎకరాకు 300, పెసలు పంటకు 300 రూపాయల చొప్పున ప్రీమియంను రైతులు చెల్లించాలని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

---------------------------

మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మహారాష్ట్రలో అధికార భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఆధిక్యంలో కొనసాగుతోంది.కడపటి వార్తలు అందేసమయానికి మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు గానూ బీజేపీ 125 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 55 స్థానాల్లో ముందంజలో ఉంది. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 36 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మరోవైపు జార్ఖండ్‌లో 81 స్థానాలకు అధికార జార?ండ్ ముక్తి మోర్చా 30 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 27 స్థానాల్లో, కాంగ్రెస్ 14 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇతరులు 4 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు.

ఇది ఇలా ఉండగా అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు మద్దతుగా నిలుస్తారని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు నిరూపించాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోఆమె ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, మహారాష్ట్రలో బిజెపి సొంతంగానే 125 సీట్లకు పైగా అధిక్యంలో కొనసాగుతుందని చెప్పారు.

---------------------------

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025లో ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఈ రోజు, రేపు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి నిధి మీనా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారి – బీఎల్వోలు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, ముసాయిదాలో అభ్యంత రాలను సరిచేయడం, మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం, ఓటరు కార్డులలో తప్పులు సరిచేయడం వంటివి బీఎల్వోలు చేపడతారని నిధి మీనా వివరించారు.

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యమిస్తోందని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఇండియన్ ప్రోస్థోడాంటిక్ సొసైటీ ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో మంత్రి మాట్లాడుతూ, ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం వైద్య రంగంలో ఒక గొప్ప కార్యక్రమమమని మంత్రి వివరిస్తూ,

వాయిస్ ( 24 సెకన్లు)

---------------------------

దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ లోని తడ – దువ్వాడ సెక్షన్ల మధ్యలో జరుగుతున్న మరమత్తుల పనుల కారణంగా ఈ నెల 25న విజయవాడ మీదుగా నడిచే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే పౌర సంబంధాల అధికారి – నుస్రత్ మండ్రుప్కర్ ఒక ప్రకటలో వెల్లడించారు. విజయవాడ–విశాఖపట్నం, కాకినాడ పోర్టు – విశాఖపట్నం, గుంటూరు – విశాఖపట్నం, రాజమహేంద్రవరం – విశాఖపట్నం రైళ్లను పూర్తిగా రద్దు చేశామని, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

---------------------------

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన షీ బాక్స్ ను ఈ రోజు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులు తమ సమస్యలను తెలిపేందుకు వీలుగా షీ బాక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళా ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

---------------------------

పోలవరం అమరావతి సహా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల వచ్చేలా కృషి చేయాలని తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఆ పార్టీ ఎంపీలతో పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని ముఖ్యమంత్రి నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, 2047 విజన్ డాక్యుమెంట్‌కు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని అందుకు పార్లమెంట్ సమావేశాలను ఒక వేదికగా వినియోగించుకోవాలి తెలిపారు.

---------------------------

నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానంలో కార్తిక శనివారం కావడంతో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో భక్తుల రద్దీ నెలకొంది. స్వామి అమ్మవార్లను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుంటున్నారు. దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు తెలిపారు. ఆలయంలో గల గంగాధర మండపం వద్ద ఉత్తర శివమాడవీధిలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఆలయ పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవ కార్యాక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

---------------------------

కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి కోసం 'పిఠాపురం ప్రాంత అభివృద్ధి సంస్థ'ను ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ మార్గదర్శకాలు విడుదల చేశారు.

ఆ ప్రాంత  పనులు పర్యవేక్షించేలా సీనియర్  రెవిన్యూ డివిజన్  అధికారి ఆర్డీవోను ప్రాజెక్టు డైరెక్టర్‌గా నియమించనున్నట్లు తెలిపారు.

=======================